GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption


తెలంగాణ జిల్లాలు

సోమవారం 28 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోండి



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని యరుగండ్లపల్లి గ్రామపంచాయతీ నందు, సర్వే నెంబర్ 533లో 336 చదరపు గజాల భూమిలో, యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఈ ఇంటి నిర్మాణంపై గతంలో, మర్రిగూడ తహసీల్దార్ కి పిర్యాదు చెయ్యగా, అప్పటి తహసీల్దార్ సంఘమిత్ర నిర్మాణాన్ని తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసారు. ఈ ఉత్తర్వుల ప్రకారం అధికారులు నిర్మాణాన్ని నిలిపివేసి, సంబందిత వ్యక్తులను హెచ్చరించారు. కానీ ఇవేమి పట్టింపు లేని సదరు వ్యక్తి ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఏ అనుమతులు లేకుండానే ఇంటి నిర్మాణం కావడమే కాదు, ఆన్లైన్ లో కూడా అతని పేరు కనపడటం చర్చనియాంశంగా మారింది. సరైన ధ్రువ పత్రాలు, అనుమతులు లేకుండానే పంచాయతీ సెక్రటరీ ప్రోత్సాహంతోనే, ఈ తతంగం అంతా కొలిక్కి వచ్చిందన్న ఆరోపణలు వినపడుతున్నాయి.! ఈ అంశంపై సిద్దగోని వెంకటేష్ చండూర్ ఆర్డివో కు సంబంధిత ఆధారాలతో పిర్యాదు చేసాడు. తప్పుడు ధ్రువ పత్రాలను సృష్టించి, ఆన్లైన్ లో ఇంటి నెంబర్ 6-37%ూ% గా నమోదు చేసిన రిజిస్ట్రేషన్ న్ని రద్దు చేసి, సంబంధిత అధికారిపై, సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు. బాధ్యత గల పంచాయతీ సెక్రటరీ, ఇలాంటి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి అనధికారులకు సొంతం చెయ్యటం సరికాదంటున్నారు స్థానికులు. వెంటనే సెక్రటరీపై విచారణ జరిపి, ఇంకా ఇలాంటి తప్పిదాలు ఏమైనా జరిగాయా అనే అంశాలపై నిఘా పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



తేది. 16-07-2025

శ్రీయుత గౌరవనీయులైన MRO మర్రిగూడ గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా!

విషయం: ప్రభుత్వ భూమిని అక్రమముగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసిన దాని గురించి.

నేను అనగా సిద్దగోని వెంకటేష్ తండ్రి యాదయ్య వయస్సు 28 సం॥రాలు, వృత్తిః విలేఖరి. గ్రా॥ శివన్నగూడెం, మం॥ మర్రిగూడ, జి॥ నల్లగొండ నివాసిని, తమరితో తెలియజేయునది ఏమనగా యరగండ్లపల్లి గ్రామ శివారులో సర్వేనెం. 533లో గల ప్రభుత్వ భూమి కలదు ఇందులో 336 చ.గజాల భూమిని సిద్దగోని నారాయణ తండ్రి రాములు నివాసం హైద్రాబాద్ గారు అక్రమముగా ఆక్రమించుకొగా తేది. 9-06-2022 రోజున అప్పుడు ఉన్న మర్రిగూడ మండల తహశీల్దారు శ్రీమతి కె. సంఘమిత్ర గారు 533 సర్వేనెంబరులో ఎలాంటి ప్రభుత్వము వారు ఇచ్చిన ఆదారములు లేవు. ఎలాంటి పట్టా ధ్రువ పత్రములు(నివేశన స్థల పత్రము) లేవు. అని నిర్ధరించినది. కావున సిద్దగోని నారాయణపై చట్టరీత్యా చర్యలు తీసుకొమని ఆదేశించి మాట వాస్తవము. కావున ఎలాంటి ఆధారములు లేని రెవిన్యూ భూమిని గ్రామ పంచాయితిలో ఇంటి నెం. 6-37A . Assessment No.703, PTI No. 320764800703 గా నమోదు చేసి ఆస్థి విలువ ధృవీకరణ పత్రం మరియు ఇంటి పన్ను ఇవ్వడంతో సిద్దగోని నారాయణ అతని భార్య ముత్యాలుపై కానుకగా 336 చ.గజాలు సబ్-రిజిస్ట్రర్ చండూరులో డాక్యుమెంట్ నెం.1777/2025.తో రిజిస్ట్రేషన్ చేసినాడు. కావున ప్రభుత్వ భూమిని ఎలాంటి ఆదారములు లేకుండ గ్రామ పంచాయితిలో అక్రమముగా ఆన్‌లైన్ చేసుకున్న ఇంటి నెంబరు తొలగించగలరు. మరియు రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్‌ను రద్దు చేసి. తగు చర్యలు తీసుకొనగలరని మనవి.

దీని వెంట జతపర్చినవి.
1) ప్రభుత్వ భూమి అని తహశీల్దారు గారు ఇచ్చిన పత్రము
2) అక్రమముగా ఆన్‌లైన్ చేసుకున్న అస్సెస్‌మెంట్ పత్రము
3) అక్రమముగా రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్ పత్రము

ఇట్లు
తమ విధేయుడు
సిద్దగోని వెంకటేష్ తండ్రి యాదయ్య
గ్రా॥ శివన్నగూడెం. మం॥ మర్రిగూడ, జి॥ నల్లగొండ
సెల్ నెం. 9347564706



# స్నేహంగా నటిస్తారు.. నగదు దోచేస్తారు

## గిఫ్ట్‌బాక్స్ పంపిస్తున్నామని.. రూ. 7.22 లక్షలు టోకరా

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): విలువైన గిఫ్ట్‌లంటూ కొందరు.. కస్టమ్స్ అధికారులమంటూ ఇంకొందరు.. స్నేహం, ప్రేమ, పెండ్లి పేరుతో మోసం చేసే సైబర్ నేరగాళ్లు కొన్నాళ్లు స్తబ్ధుగా ఉన్నట్లే ఉండి తిరిగి ఈ తరహా నేరాలను ప్రారంభించారు. ఎప్పటికప్పుడు రూట్ మార్చుకుంటున్న సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలంటూ నిండా ముంచుతున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మ్యాట్రీమోనీ సైట్‌లు, డేటింగ్ యాప్‌లలో పరిచయాలు పెంచుకుంటూ స్నేహానికి గుర్తుగా అమెరికా, లండన్ నుంచి లక్షల విలువైన వస్తువులు పంపిస్తున్నామంటూ నమ్మిస్తుంటారు. ఒకటి రెండు రోజుల తరువాత నేరగాళ్లే ఫోన్ చేస్తారు. 'మీ పేరుపై పార్సిల్ వచ్చిందని.. అందులో విలువైన వస్తువులున్నాయి.. దానికి కస్టమ్స్ డ్యూటీ, కొరియర్ సర్వీస్‌లు చెల్లించలేదు.' అంటూ బాధితులను

2లో

# కొండాపూర్‌లో రేవ్‌పార్టీ

భగ్నం చేసిన ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు

ఏపీకి చెందిన 9 మంది అరెస్ట్ పరారీలో ఇద్దరు నిందితులు

పట్టుబడిన వారిలో ఏపీకి చెందిన ఒక ఎంపీ బంధువు?

ఫామ్‌హౌస్‌లపై నిఘాతో అపార్ట్‌మెంట్లలో నిర్వహణ

2లో



# స్నేహంగా నటిస్తారు.. నగదు దోచేస్తారు

ట్రాప్‌లోకి దింపుతారు. ఆ తరువాత వివిధ రకాలైన క్లియరెన్స్‌లు కావాలంటూ నమ్మిస్తారు. అందినకాడికి దోచేస్తారు. ఈ తరహా మోసాలతో అనేక మంది కోట్లు పోగొట్టుకున్నారు. రామంతాపూర్‌కు చెందిన 21 ఏండ్ల యువకుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూస్తుండగా ఫ్రెండ్‌చాట్ (డేటింగ్ యాప్)ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో డాక్టర్ రెడీ ఆమ్‌స్ట్రాంగ్ పేరుతో ఉన్న ఒక వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఒకటి రెండు రోజుల తరువాత ఇద్దరు వాట్సాప్‌లో చాటింగ్ చేస్తూ స్నేహితులుగా మారారు. ఈ స్నేహానికి గుర్తుగా మంచి గిఫ్ట్ బాక్స్ పంపిస్తున్నానని.. ఇందులో ఐఫోన్, వాచ్, ల్యాప్‌టాప్, ట్యాబ్, దుస్తులు, 240,000 అమెరికన్ డాలర్లు ఉంటాయన్నారు. అంతటితో ఆగక నేను కూడా ఇండియాకు వస్తున్నా అని చెప్పడంతో ఫ్లైట్ టికెట్లు పంపించాడు. అతడి మాటలు నిజమని నమ్మిన యువకుడు ఆ వస్తువులు వస్తాయనే భ్రమలో ఉన్నాడు. మూడు రోజుల తరువాత ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి తమకు కొన్ని పార్సిల్ వచ్చాయని తాను కొరియర్ కస్టమర్ సర్వీస్ నుంచి మాట్లాడుతున్నానంటూ ఒక మహిళ మాట్లాడింది. ఆ పార్సిల్ స్కాన్ చేస్తే డాలర్లు, ఐ ఫోన్, ల్యాప్‌టాప్ తదితర వస్తువులున్నాయని అందుకు సంబంధించిన ఛార్జీలు చెల్లించాలంటూ నమ్మించారు. డీడీ తీసి పంపొచ్చని.. లేదంటే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయవచ్చంటూ బ్యాంకు ఖాతాలు పంపింది. వివిధ ఛార్జీల పేరుతో బాధితుడి నుంచి రూ. 7,22,500 లక్షలు కాజేశారు. ఇంకా డబ్బులు అడగడంతో ఇది మోసమని గ్రహించి రాచకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎన్ఎస్ఈ నుంచి సర్కార్ 301 పేరుతో పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్స్ ఉన్నాయంటూ ఓ ప్రైవేట్ ఉద్యోగిని నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ. 5 లక్షలు మోసం చేశారు. న్యూనాగోల్‌కు చెందిన బాధితురాలు ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తోంది. ఆమె వాట్సాప్‌కు ఎన్ఎస్ఈ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుంచి సర్కార్ 301 పేరుతో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు ఆఫర్ చేస్తోందని నమ్మించారు. మీ నెంబర్‌ను టెలిగ్రామ్ గ్రూప్‌లో యాడ్ చేస్తున్నామంటూ చెప్పి యాడ్ చేశారు. రోజు 21 టాస్క్‌లుంటాయని, ఉద్యోగమంతా గూగుల్ రివ్యూస్ రాయడంతోనే ఉంటుందంటూ చెప్పారు. మొదట ఒకటి, రెండు టాస్క్‌లకు రూ. 210లు లాభం వచ్చిందని బాధితురాలికి ఆ డబ్బును పంపించారు. మీరు డబ్బు చెల్లించి టాస్క్‌లు తీసుకుంటే ఎక్కువ మొత్తంలో లాభాలు సంపాదించవచ్చంటూ నమ్మించారు. ఇలా మొదట తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభాలు చూపించారు. ఆ తరువాత దఫ దఫాలుగా 14 సార్లు రూ. 5.07 లక్షలు నేరగాళ్లు సూచించిన ఖాతాలోకి డిపాజిట్ చేశారు. మీకు డబ్బు భారీగా జమ అవుతుందని ఒకేసారి డబ్బంతా వస్తుందని, ఫైనాన్స్ డిపార్టుమెంట్ చూస్తుందంటూ కాలయాపన చేస్తుండడంతో బాధితురాలికి అనుమానం వచ్చి ఆరా తీసింది.

# కొండాపూర్‌లో రేవ్‌పార్టీ

కొండాపూర్‌లోని ఒక సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న రేవ్ పార్టీని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు భగ్నం చేశారు. ఈ కేసులో ముగ్గురు ప్రధాన నిందితులతో పాటు మొత్తం 9 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావు కథనం ప్రకారం.. ఏపీలోని మంగళగిరి ప్రాంతానికి చెందిన అప్పికట్ల అశోక్ నాయుడు వృత్తిరీత్యా పందెం కోళ్ల ఫామ్ నిర్వహిస్తాడు. సంక్రాంతి పండుగ సమయంలో కోడి పందాల నిర్వాహకులకు ఖరీదైన పందెం కోళ్లను లక్షల్లో విక్రయిస్తాడు. అంతే కాకుండా సంపన్న వర్గాలకు చెందిన యువతీ యువకులు, వ్యాపారులు, కొందరు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు డ్రగ్స్‌తో కూడిన రేవ్ పార్టీలను నిర్వహిస్తాడు. అదే ప్రాంతానికి చెందిన రాహుల్ అనే వ్యక్తి డార్క్ వెబ్ నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి, ఈ రేవ్ పార్టీల్లో పాల్గొనే వారికి సరఫరా చేస్తాడు. వీరితో పాటు ఉన్నతి ఇమాన్యుయల్ అలియాస్ అనిల్ అలియాస్ ప్రవీణ్‌కుమార్ సైతం డ్రగ్స్ సరఫరా చేస్తాడు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి కొండాపూర్ ఎస్వీ నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్లో రేవ్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో ఏపీలోని విజయవాడ, మంగళగిరి, కాకినాడ, రాజమండ్రి ప్రాంతాలకు చెందిన సమ్మెల సాయికృష్ణ, నాగెల్ల లీలా మణికంఠ, హిల్టన్ జోసెఫ్, అడప యశ్వంత్ శ్రీదత్తు, తోట కుమారస్వామి, నందం సుమంత్ తేజ్‌లతో కలిసి రాహుల్, అశోక్‌నాయుడు, ఇమాన్యుయల్ రేవ్ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో పెద్ద ఎత్తున పలు రకాల డ్రగ్స్‌ను వినియోగించారు. అంతే కాకుండా యువతులను సైతం రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు సర్వీస్ అపార్ట్‌మెంట్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో మొత్తం 9మంది నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 1.5లక్షల విలువ చేసే 2.080 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్, 11.57 గ్రాముల మ్యాజిక్ మష్రూమ్, 1.91 గ్రాముల చెరస్, 4-ఎల్ఎస్‌డీ బ్లాట్ పేపర్స్ తదితర డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా నిందితులు వినియోగించిన సుమారు రూ.75లక్షల




విలువ చేసే 6 ఖరీదైన కార్లు, 11 సెల్ ఫోన్లను సైతం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. కాగా నిందితులకు డ్రగ్స్, రేవ్ పార్టీకి సంబంధించి ఇతర ఏర్పాట్లు చేసిన రాజమండ్రి ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ చౌదరి అలియాస్ వాసు, అఖిల్‌లు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావు తెలిపారు. ఇదిలా ఉండగా డ్రగ్స్ సరఫరా చేసే రాహుల్‌పై గతంలో కూడా మూడు కేసులు నమోదై ఉన్నట్లు ఈఎస్ ప్రదీప్‌రావు వెల్లడించారు. రేవ్ పార్టీ నిర్వాహకుడు అశోక్‌పై సైతం గతంలో ఒక కేసు నమోదై ఉన్నట్లు తెలిపారు. రేవ్ పార్టీలో పట్టుబడిన నిందితుల్లో ఒకరు ఏపీలోని అధికార పార్టీకి చెందిన ఒక ఎంపీ బంధువు ఉన్నట్లు సమాచారం. అయితే రేవ్ పార్టీ నిర్వాహకుడైన అశోక్ నాయుడికి చెందిన కారుపై పార్లమెంట్ సభ్యుడి స్టిక్కర్ కూడా ఉండటం ఈ అనుమానాలను మరింత బలపరుస్తోంది.

**తప్పించుకున్న యువతులు..**

రేవ్ పార్టీలో 8 మంది యువతులను సైతం రప్పించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కాని వారు వచ్చే లోపే ఆబ్కారీ అధికారులు దాడులు జరపడంతో యువతులు తప్పించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**ఫామ్‌హౌస్‌లపై నిఘాతోనే..**

ఈ మధ్య కాలంలో అటు పోలీసులు, ఇటు ఆబ్కారీ అధికారులు తరచూ ఫామ్‌హౌస్‌లపై దాడులు జరుపుతుండడంతో నిర్వాహకులు ఎవరికీ అనుమానం రాకుండా సర్వీస్ అపార్ట్‌మెంట్లలో రేవ్ పార్టీలను నిర్వహిస్తున్నట్లు అధికారుల విచారణలో తేలింది. గెట్ టు గెదర్ ముసుగులో యువతీ, యువకులతో గుట్టు చప్పుడు కాకుండా ప్రతి వీకెండ్‌లో గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ పరిసర ప్రాంతాల్లో నిందితులు పెద్ద ఎత్తున రేవ్ పార్టీలను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.



## ఇందిరా గాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన సంకూరి జయప్రకాష్

**గండిపేట్, (క్రైంమిర్రర్) :** ఇందిరా గాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్ గా తాను సంపూర్ణంగా విధులను నిర్వహించడం జరుగుతుందని నూతన అధ్యక్షులు సంకూరి జయప్రకాష్ అన్నారు. ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులుగా సంకూరి జయప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ కే.ఎల్లప్ప, జనరల్ సెక్రెటరీ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బి.ఫణి కుమార్, డైరెక్టర్స్ వి.లలిత, వి.రమేష్, బి.శ్రీనివాస్ గౌడ్, జి సురేఖ, ఎం ప్రభాకర్ రెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంకూరి జయప్రకాష్ మాట్లాడుతూ.. సొసైటీ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి: దరిపల్లి ప్రవీణ్ కుమార్

**చౌటుప్పల్, జులై 27, (క్రైమ్ మిర్రర్):** కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కో- కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి చౌటుప్పల్ మండలం నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. నూతన కమిటీ ఏర్పాటును శుక్రవారం ఆగస్ట్ ఒకటో తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ లో సభ్యులుగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాదూరి డిసిఎం ఆంజనేయులు, చినగారి బలరాం, సత్యనారాయణ, గుమ్మడల్లి భాస్కర్, సిలివేరు శ్రీనివాస్, చిన్న కొండూరు మాజీ ఉప సర్పంచ్ తిగుళ్ళ చంద్రయ్య, తిగుళ్ళ నరసింహ, సిలివేరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# భారత మాజీ రాష్ట్రపతి..క్షిపణి పితామహుడు...భారత రత్నం



ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి పునస్కరించుకోని ఆ మహనీయుడికి నివళులు తెలుపుతున్న.

తెలుగు రాష్ట్రాల లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమాల సమన్వకర్త తాడురి శ్రీనివాస ఆచార్య....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** భారత 11 వ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమాల సమన్వకర్త తాడురి శ్రీనివాస ఆచార్య విద్యార్థినుల ఉద్దేశించి మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారు ఒక పేద కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదువుకొని అంచెలంచెలుగా ఎదిగారు, ఆయన జీవితం అంతా కూడా దేశ సమైక్యత, దేశ అభివృద్ధ కొరకు దోహదం చేశారు. ఆయన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) లో సేవలందిస్తూ మన దేశానికి క్షిపణులు, అణ్వస్త్రలను అందించి మన దేశాన్ని ప్రపంచ దేశాల ముందు అగ్రస్థానంలో నిలిపారు. ఆయన ఇస్రో లో చేసిన సేవలకు గాను "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని ముద్దుగా పిలుచుకుంటారు. ఆయన 2002నుండి 2007 వరకు రాష్ట్రపతి గా సేవలందించి "ప్రజల మనిషి" గా పేరు తెచ్చుకున్నారు. ఆయన భారత రాష్ట్రపతి గా పదవి విరమణ చేసిన తర్వాత యువతకు మార్గ నిర్దేశం చేస్తూ , నిజాయితీతో కూడిన సరళమైన జీవన విధానం అవలంబిస్తూ విద్యార్థులు, యువత దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి మరియు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే (ఐ జేయు) మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షునిగా ఎండి జహీర్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** టి యు డబ్ల్యూ జె ( ఐ జే యు) కల్వకుర్తి మండల కమిటీని ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి యు డబ్ల్యూ జే ఐ జేయు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సురేష్ అధ్యక్షతన కమిటీని ఎన్నుకున్నారు. కల్వకుర్తి మండల అధ్యక్షునిగా జహీర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లె రాజన్న, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా షఫీవుర్ రెహ్మాన్, కోశాధికారిగా బాల్ జంగయ్య, సహాయ కార్యదర్శిగా ముత్యాల నరేష్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, మరో ఇద్దరినీ



ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్, శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, నందు యూసుఫ్, శేఖర్, నరేష్ గౌడ్, సమ్మద్, మజిద్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై ఎంపీ ని కలిసిన కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం, ఎల్బీనగర్ నియోజకవర్గాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి. ఈ రెండు నియోజకవర్గాలలో నెలకొన్న సమస్యలపై ఎంపీ కి వివరించడం జరిగిందని ముఖ్యంగా బాలాపూర్ లోని ఆర్సీఐ రహదారిలో ఏర్పడుతున్న వరద ముప్పుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీకి వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసోజు జనార్దన్, బీజేవైఎం అధికార ప్రతినిధి పటాల నవీన్ కుమార్, జిల్లా నాయకులు రామిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆవుల రవాణా కేసు నమోదు.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని అక్రమంగా ఆవుల రవాణా చేస్తున్న వాహనాన్ని, కొండూరు శివారులో బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న, మర్రిగూడ పోలీసులు, సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అనంతరం మునుగోడు లోని సింగారం గోశాలకు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ రవి, హుస్సేన్ తదితరులు ఉన్నారు.





# అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి

ఎం.డి రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని ముస్లిం మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి తో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కలాం దేశానికి చేసిన సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. విద్యార్థులు ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కాజా బాయ్, అడ్డు, ఫిరోజ్, ఎండి అబ్బు, ఆశు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. ద

# తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఉద్యమ కార్యచరణ ఏ విధంగా ముందుకు పోవాలి మన మేనిఫెస్టోను ఏ విధంగా అమలు చేసుకోవాలి అనేక కార్యక్రమాలు సూచనలు సలహాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, ఆర్గనైజే సెక్రెటరీ గుండ మల్ల శ్రీనివాస్, ఆర్ రాజేంద్రప్రసాద్ గంధమల శ్రీనివాస్, ప్రజా ఉద్యమ కళాకారుడు డోలక్ యాదగిరి, మట్టి రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి, ఉద్యమకారులు శ్రీ రాముల నరసింహ, విప్లవ రెడ్డి, మునుగోడు మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్, తెలంగాణ బిక్షం, రాచకొండ గిరిబాబు, భూపతి రాములు, మట్టి లింగస్వామి, ఉద్యమకారులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనగర్ కాలనీలో వనమహోత్సవం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్లోని తిరుమలానగర్ కాలనీలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హరిహర క్షేత్రం వద్ద తులసీ వనం మొక్కలు నాటి కాలనీవాసులకు పూల మొక్కలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మాజీ జిల్లెలగూడ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్, హరిహర క్షేత్రం ఆలయ కమిటీ సభ్యులు, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫారెస్ట్ ఆఫీసర్ వెంకట సుదీర్, వాసు ప్రసాద్, శివకుమార్, రమణ రాజు, కాశీనాథ్, రామకృష్ణ, ప్రభులింగం, హేమాచలం, సత్యనారాయణ, కవిత మాలిక్, నాగలక్ష్మి, నివేదిత, గౌరీ శ్రీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో ఉజ్వల భవిష్యత్ కు అడుగులు

- విద్యార్థుల భవితకు బంగారు బాటలు
- ఎస్ఆర్ఐటి కళాశాల నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అడుగులు
- ఎస్ఆర్ఐటి కళాశాలలో ఘనంగా మూడవ గ్రాడ్యుయేషన్ డే..
- ముఖ్య అతిథులుగా హాజరైన జేఎన్టీయూ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి.




**అనంతపురం, జూలై 27(క్రైమ్ మిర్రర్):** బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జేఎన్టీయూ మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు కె. హేమచంద్రారెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. వి. వేణుగోపాల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మంది విద్యార్థులకు ప్రొఫెషనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఉన్నత లక్ష్యాలవైపు విద్యార్థులను నడిపిస్తున్న ఎస్ఆర్ఐటి": ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ..2008లో స్థాపితమైన ఎస్ఆర్ఐటి కళాశాల నాణ్యమైన విద్యను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం అభివృద్ధి చెందుతోంది. కళాశాల అటానమస్ హోదా సాధించడం కళాశాల విజయానికి మరో పెద్ద మెట్టు. విద్య నాణ్యతా ప్రమాణాలతో అందిస్తూ.. అనంతపురం జిల్లాలో ప్రథమ ఇంజినీరింగ్ కళాశాలగా ఎస్ఆర్ఐటి నిలిచిందన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో విద్యను పూర్తి చేసి, క్యాంపస్ రిక్రూట్మెంట్ల ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం, నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా పని చేయడం అభినందనీయమన్నారు. మంచి నాణ్యతాపరమైన విద్యనందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ఇలానే మంచి నాణ్యమైన విద్యను ఆంధ్రప్రదేశ్ లో అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. విద్యను అందించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం." : కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డిఎస్ఆర్ఐటి కళాశాలకు అటానమస్ హోదా వచ్చిన తర్వాత ఇది మూడవ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని బయటకు వెళ్తున్నదన్నారు. ఈసారి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 620 మందిలో 430 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్సీ కంపెనీలలో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టీసీఎస్ కంపెనీలోనే 165 మందికి రూ. 4 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వార్షిక ప్యాకేజ్ తో ఉద్యోగాలు లభించాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించిన కళాశాల అధ్యాపకులను అభినందిస్తున్నానని చెప్పారు. జేఎన్టీయూలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన తన భార్య జొన్నలగడ్డ పద్మావతి, తాను 8 సంవత్సరాలు లెక్చరర్ గా పనిచేశానని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో 2008లో ఎస్ఆర్ఐటి కళాశాలను ప్రారంభించామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తాను చదివిన కాలేజీ ప్రొఫెసర్ల మద్దతు, అలాగే ఎస్ఆర్ఐటి కళాశాల అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేసిన ఫలితంగా ఈ రోజు కళాశాల ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. కళాశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు 7,500 మంది విద్యార్థులు తమ విద్యను పూర్తిచేసుకొని బయటకు వెళ్లారని, అందులో 6,000 మందికి మంచి ఉద్యోగాలు లభించాయని, మరో 1,000 మంది ఉన్నత విద్య కోసం వెళ్లారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పేదవారి జీవితాలు మారాలంటే విద్యే ఒకటే మార్గమని పేర్కొంటూ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం గర్వకారణమన్నారు. ఈ విధంగా నాణ్యమైన విద్యను అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి తోడుగా నిలుస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...పిల్లలకు మంచి విద్యను అందిస్తూ విద్యారంగంలోనూ , ఉద్యోగాల కల్పనలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుస్తున్న ఎస్ఆర్ఐటి కళాశాల యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బాలకృష్ణ, వైస్ చైర్మన్ డా. రంజిత్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత, పద్మశాలి కుటుంబాలకు అండగా ఉంటా

- బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చేనేత కార్మికులకు, పేద పద్మశాలీయులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని బీసీ కమిషన్ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత రాపోలు జయప్రకాష్ అన్నారు. చండూరులో ఆదివారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్), పట్టణ పద్మశాలి సంఘం మార్గదర్శకత్వంలో నిర్వహించిన ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తన స్వగ్రామానికి అన్ని విధాలా సేవలందిస్తానని తెలిపారు. తన చిన్ననాటి మిత్రులను గుర్తు చేసుకున్నారు. చేనేత సమస్యల పైన ఇప్పటికే తాను అనేక వినతి రూపంలో ప్రభుత్వానికి అన్ని వివరించానని తెలిపారు. ఇంకా వివరించడానికి తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. కార్మికులు పద్మశాలలకు ఏమన్నా సమస్య వస్తే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. స్థానికంగా ఉన్న సమస్యల పైన పెద్దలంతా కూర్చొని ఓ వినతి రూపంలో తనకి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు దేవా, మార్కండేయ దేవాలయం మాజీ అధ్యక్షుడు పున్న బిక్షమయ్య , చేనేత పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు ఏలే శ్రీనివాస్, సంగెపు శ్రీనివాస్, రాపోలు జగదీష్, నగేష్, వర్కాల నవీన్, మార్కండేయ యువజన సంఘం నాయకులు చిలుకూరు మణికుమార్, కలిమికొండ కిరణ్,కర్నాటి రవి, ఏలే శేఖర్, చిటిప్రోలు వెంకటేశం, చెరుపల్లి అంజయ్య, సందీప్ మల్లేష్, వర్కాల విజయ్, రాఘవేంద్ర, తిరందాసు ఆంజనేయులు, తిరందాసు బిక్షం, శివరాజు, చెరుపల్లి వేణు కుమార్, చిట్టిప్రోలు మహేష్, చెరుపల్లి శ్రీను, తిరందాసు ఆంజనేయులు, నగేష్, రమేష్, శ్రీనివాస్,రవి, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నూతన కమిటీకి శుభాకాంక్షలు : పసునూరి బిక్షపతి చారి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ వన్ కు నూతన కమిటీని నియమించడం జరిగింది. ఈ నూతన కమిటీలో బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1 భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి. క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తారని అలాగే పార్టీ సిద్ధాంతాలు నమ్ముకుని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన కమిటీ పని చేస్తుందని తెలిపిన పసునూరి బిక్షపతి చారి.

# స్థానిక సంస్థల ఎన్నికల వేడి...

- బరిలో దిగడానికి ఆశావాహుల కసరత్తు

**సంస్థాన్ నారాయణపూర్,జూలై 27 (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికలను రెండు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశించడంతో ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం సంబంధిత అధికారులకు పనులను వేగవంతం చేసింది. దీంతో ఎన్నికల బరిలో నిలబడడానికి ఆశావాహులు తమ ప్రయ త్నాలను ముమ్మరం చేస్తున్నారు. జడ్పీటీసీ, ఎంపి టీసిలతో పాటు సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరాల కాలంపైగా పూర్తి కావడంతో స్థానిక పాలన, పంచాయతీల పాలన కుంటుపడింది. పంచాయితీల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికి గ్రామస్థాయిలో అనేక సమస్యలు పేరుకపోయాయి. సమస్యలు ఉధృతం అవుతున్నాయి. అతి త్వరలో ఎన్నికలు జరగాల్సి వుండడంతో గ్రామాల్లో బరిలో నిలిచే ఉత్సాహులు ఎన్నికల్లో వాడివేడిగా ఉరకలు వేస్తు న్నారు. ఎన్నికల బరిలో నిలబడడానికి సమీకర ణలను సరిచూసుకుంటున్నారు. ప్రధానంగా యువత మనోభావాలను పరిగణలోనికి తీసుకోని యువ ఓటర్ల అంతరంగాన్ని అంచనా వేస్తు న్నారు. గ్రామాల్లో పట్టున్న పెద్దల అండ తమ వైపు ఏ మేర వుందో వాకబు చేస్తున్నారు. వారి ఆశీస్సులు సొంతం చేసుకునే మార్గాలను అన్వేషి స్తున్నారు. ఎవరితో కాకపట్టిస్తే తమ వైపు పెద్దల చూపు పడుతుందని మంతనాలు జరుపుతు న్నారు. మహిళా, యువజన, కుల సంఘాలను ఎర వేయడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకుం టున్నారు. ప్రధానంగా రాజకీయ నాయకుల ప్రత్యక్ష పరోక్ష బలం కోసం పావులు కదుపు "తున్నారు. తమ మంచితనాన్ని స్పష్టం చేయడా నికి ఎదుటి వారి బలహీనతలను ఎత్తి చూపాలనే నెపంతో స్ట్రాటజీలను సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో రైతులకు అండగా నిలుస్తూ అవసరమైన సహాయ సహకారాలందిస్తు మంచి వానిగా గుర్తింపుకు తహతహలాడుతు న్నారు. అతి త్వరలో ఈ ఎన్నికల కోలాహలం మరింత ఊపందుకోనుంది.



# హక్కును కోరే వారు బాధ్యతను పంచుకోవాలి

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు**



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ జనసమితి పార్టీ పేరుతో ఖమ్మం జిల్లాలో కొన్ని చోట్ల పార్టీ నాయకత్వానికి సమాచారం లేకుండా సమావేశములు జరుపుతున్నట్లు అందిన సమాచారం మేరకు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు తీవ్రంగా ఖండించారు. నిన్న ఆయన ఖమ్మంలో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ కి సంబంధించి ఎలాంటి సభలు సమావేశాలు జరిపేందుకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇటీవల వాట్సప్ లో వచ్చిన సమాచారం నేలకొండపల్లిలో జిల్లా జనరల్ బాడీసమావేశం జరుపుతున్నట్లు కొంతమంది చేస్తున్న ప్రచారం కదు బాధ్యతారాహిత్యంగా వుంది.ఇటీవల ఉమ్మడి జిల్లాలో పలు పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ రథసారధి ప్రొఫెసర్ కోదండరాం ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇద్దరు ప్రతినిధులను అడహక్ కమిటీ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించి 11మంది సభ్యులను నియమించడం జరిగినది. దానికి అధ్యక్షుడిగా బోనకల్ మండల వాసి తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి పనిచేసిన షేక్ సర్దార్ హుస్సేన్ ని నియమించడం జరిగినది. జిల్లాలో పార్టీకి సంబంధించిన ఏ కార్యకలాపాలు నిర్వహించాలన్నా సదరు అధ్యక్షుని అనుమతి మరియు ముందస్తు సమాచారముతో కార్యక్రమాలు నిర్వహించాలే తప్ప హక్కును మాత్రమే కోరే బాధ్యతలు పంచుకోలేని వ్యక్తులకు పార్టీ నాయకత్వాన్ని కాదని స్వంత నిర్ణయాలు తీసుకొని పార్టీని బలహీనపర్చవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.అగస్టు మూడవ వారంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ యం కోదండరాం విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చిన తరువాత మాత్రమే జిల్లాలో పూర్తి స్థాయి జిల్లా కమిటిని పార్టీ కార్యక్రమాలు జరుపబడును.షేక్ సర్దార్ హుస్సేన్ నేతృత్వంలో జరిగే కార్యక్రమాలు మాత్రమే పార్టీ అధికారిక కార్యక్రమాలు అవుతాయి.ఇతరులు వేరెవరు అయినా పార్టీలో పదవులు వున్నట్లు చెప్పుకునే వారైనా/నటించే వారైనా పార్టీ పేరుతో ఎలాంటి కార్యక్రమము చేపట్టినా క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పార్టీ నాయకులు గత సంవత్సరం జులై 29న రాష్ట్ర పార్టీ నియమించిన ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ అయిన నా వద్ద క్రియాశీల ప్రాథమిక సభ్యత్వ పుస్తకాలు తీసుకున్న వారు నేటికి నాకు అప్పగించలేదు. సత్వరం సభ్యత్వ పుస్తకములు సభ్యుల వివరములు అందుకు సంబంధిన సభ్యత్వ రొక్కము అగస్టు 5 లోపు నాకు అప్పగించవలెను. జాప్యం లేకుండా పార్టీ అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా సంపూర్ణంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి దోహదపడాలని లేని యడల వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని మరోసారి హెచ్చరిస్తూ వీరి కార్యక్రమాలను నిలుపుదల చేయకుండా పార్టీలో గందరగోళం సృష్టించడం మానుకొని పార్టీ ఎదుగుదలకు సహకరించాలని కోరుతూ వీరి చర్యలను రాష్ట్ర కమిటి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరుగుతుందని హెచ్చరించారు.



## ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీత వేస్తున్నారు

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గోద పాండుయాదవ్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రధాని నరేంద్రమోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీత వేస్తున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గోద పాండుయాదవ్ అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ 124వ ఎపిసోడ్‌ను మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆనంద్‌నగర్‌లో వీక్షించారు. దేశ అభివృద్ధి, యువతకు మార్గదర్శనం,న పర్యావరణ పరిరక్షణపై ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారన్నారు. ప్రతి భారతీయుడు వినవలసిన కార్యక్రమం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు ప్రభుదాస్, మైనార్టీ మోర్చా నాయకులు మాజాహర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్‌రెడ్డినగర్‌లో యూటర్న్?ను పునరుద్దరించేలా చర్యలు చేపడతా

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వారి సమస్యల పరిష్కారంలో ముందుంటానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ వెల్లడించారు. ఆరాంఘర్ నుంచి దుర్గానగర్ వరకు గల ఇన్నర్ రింగ్ రోడ్డులో సోలిటర్ స్కూల్ వద్ద ఉన్న యూటర్న్?ను తిరిగి పున్న ప్రారంభించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్, ఆదర్శనగర్, టాటానగర్, బృందావన్ కాలనీ, మార్కండేయనగర్ కాలనీ, ప్రగతి కాలనీ, రామకృష్ణాహిల్స్? కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలిటర్ స్కూల్ వద్ద యూ టర్న్? మూసివేయడంతో ప్రజలు ఆరాంఘర్ వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుర్గానగర్ వరకు వెళ్లవలసి వస్తుందన్నారు. శివరాంపల్లి పాఠశాలకు ఈ ప్రాంతాల నుంచి 500–600 మంది వరకు విద్యార్థులు వెళ్తుంటారని వారికి సైతం అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. గతంలో అధికారులను కోరడంతో యూటర్న్?కోసం స్థలాన్ని వదిలారన్నారు. కానీ ఇప్పుడు ఈ స్థలాన్ని పూర్తిగా మూసివేశారన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ఉన్నతాధికారులతో చర్చించి యూటర్న్? సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీల వాసులు సోమ శ్రీనివాస్ గుప్తా, అక్కెం రఘు యాదవ్, కాళిదాస్, కె శ్రీనివాస్ రెడ్డి, జగన్, హనుమంతు, సాగర్, మల్లేష్, లక్ష్మణ్, సోమ సందీప్, సురేష్, శంకర్, నవీన్, రవి, శేఖర్, రఘువీర్, రాజ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, సింహాద్రి, ఆనంద్, సాగర్, సునీల్, సన్నీ, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డివాము దగ్ధం కేసు నమోదు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**-మండలంలోని గుణగంటి వెంకటయ్య తన పొలంలో, పాడి పశువుల మేత కోసం వేసిన గడ్డివామును గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, మంటను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి, అప్పటికే పూర్తిస్థాయిలో తగలబడిపోయింది. ఈ మేరకు బాధితుడు మర్రిగూడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## పోచమ్మ తల్లి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

**ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి.**



**కుత్బుల్లాపూర్, జులై 27 (క్రైమ్ మిర్రర్) :**శ్రీ శ్రీ పోచమ్మ తల్లి చల్లని చూపులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ శ్రీ పోచమ్మ, శ్రీ శ్రీ రథమ్మా అమ్మవార్ల బోనాలకు రాష్ట్ర చిప్ విప్, శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎల్లప్పుడు సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో దూదేకుల సంఘ నూతన కమిటీ కి సన్మానం



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం స్థానిక గొల్లగూడెం రోడ్డులో గల యాదవ సంఘం భవనం నందు జరిగిన కార్యక్రమంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర నూరుభాష దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన షేక్ బడే సాహెబ్ కి ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ కి తెలంగాణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ( మాజీ డిసిసిబి చైర్మన్ తెలంగాణ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు)యాదవ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఫుల్లా సాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలాపురం రాష్ట్ర ఆర్గనైగింగ్ సెక్రెటరీ మహ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండయిగూడెం జిల్లా నాయకులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి**



**గండిపేట్(క్రైం మిర్రర్):** అబ్దుల్ కలాం జీవితం నేటి సమాజానికి ఆదర్శం అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకోని హైదర్షాకోట్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తించుకోని కోనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్‌గౌడ్, రాంప్రసాద్, లక్ష్మణ్, సిద్దు, విష్ణు, శ్రీనివాస్, వేణు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, జులై 27 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ కంఠంలో భాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ఏకంగా ఉండి చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని విషయాలను ప్రజలకు చేరవేయాలని, ప్రజలను సంఘటితం చేయాలని ప్రజలు అంతా ఏకవంతంగా ముందుకు సాగాలని అన్నారు. భారతదేశం అంతా కూడా ఏకధాటిగా కలిసిమెలిసి ఉండాలి. కులమత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు అన్ని మాతాలు అన్ని ప్రాంతాలు మమేకమై దేశమంతా ఏకమై ముందుకు సాగాలని నాటి కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన దాన్ని దృష్టి పెట్టుకొని ఈనాటి వరకు సేవాదళ్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రతి అభిమాని ప్రతి నాయకుడు పేద ప్రజలకు అండగా ఉండాలని మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా, సేవాలాల్ స్టేట్ సెక్రటరీ జే.మధు, సేవాదళ్ స్టేట్ సెక్రటరీ బొట్టు .శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్, మరియు జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఏ ఏం సి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్, ఏఎంసీ బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం, శివ చౌదరి, నయీం, సాయిరాం, రమణ, శ్రావణ్, వాసు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం సంధ్య , సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య ముందుకు రావడం అభినందనీయం

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

**కూకట్ పల్లి, జులై 27 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాఫ్ ఆఫ్ హాంగర్ ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేద ,మధ్య తరగతి ప్రజల పిల్లలకు ఉచితంగా మంచి నాణ్యమైన ఇంగ్లీష్ విద్య ను అందించడానికి హాఫ్ ఆఫ్ హాంగర్ ఉచిత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు కు కృషి చేసిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంత విద్యార్థులు ఈ చక్కటి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మాద్యంలో బోధన కలదని, హెూప్ హాంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నానని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను ఎల్లవేళలో ఉంటాయని చైర్మన్ గాంధీ తెలిపారు. పైచదువలకు ఆటంకం కల్గకుండా , మంచి గా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాందించుకోవాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని, మంచి భవిష్యత్తు ను ఏర్పరచుకొని ఉన్నత లో స్థిరపడలని, ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో హెూప్ ఆఫ్ హాంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య , హెూప్ ఆఫ్ హాంగర్ సభ్యులు వెంకటేశ్వరావు మరియు శ్రీనివాసరావు, మిరయ్య, నాయకులు ప్రసాద్, మారేళ్ల శ్రీనివాస్, శివరాజు గౌడ్, పోతుల రాజేందర్, అనిల్, చంద్రమోహన్ సాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రాణం తీసిన ఈత సరదా

**బీటెక్ విద్యార్థి మృతి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈత సరదా ఓ విద్యార్థి ప్రాణం తీసిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోరబండ ప్రాంతానికి చెందిన అక్షిత్‌రెడ్డి బీటెక్ విద్యార్థి. తన ముగ్గురు స్నేహితులు రోహిత్, పవన్, అనిల్‌లతో కలిసి బోరబండ నుంచి గూగుల్ మ్యాప్ చూసుకుంటూ రాజేంద్రనగర్‌కు వచ్చారు. సరదాగా ఈతకు దిగిన నలుగురు స్నేహితులు ఒక్కసారిగా మూసీ నదిలో ఈత కోట్టేందుకు దిగారు. అక్షిత్‌రెడ్డి ఈనదిలో గల్లంతు అయ్యాడు. అక్షిత్‌రెడ్డిని కాపాడేందుకు తన తోటి స్నేహితులు ప్రయత్నించిన విఫలమైంది. నిమిషాల వ్యవధిలో అక్షిత్‌రెడ్డి గల్లంతై నీటిలో మునిగిపోయాడు. స్నేహితులు అరవడంతో స్థానికులు గమనించి అక్కడకు చేరుకోని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి అక్షిత్‌రెడ్డి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మణికొండలో మన్‌కీ బాత్ ఎపిసోడ్ వీక్షించిన బీజేపీ నాయకులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ 124వ ఎపిసోడ్‌ను వీక్షించారు. దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. మన దేశం అంతరిక్షంలో ఎంతో ముందుకు వెళ్తుందని అలాగే శుభాన్‌శుక్ల అంతరిఓ పర్యటన ముగించుకోని రావడం దీనికి నిదర్శనమని తెలిపారు. ఇదే నెలలో ఆగస్తు 23న నేషనల్ స్పేస్‌డే ఉంటుందని గుర్తు చేశారు. అలాగే యువత క్రీడల్లో రాణిస్తూ స్కూల్‌లలో గానీ కాలేజీలో గానీ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండాలన్నారు. శక్తి సామర్థ్యాలు మెరుగుపరుచుకోవాలని కొనియాడారు. స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా భావిస్తూ స్వచ్ఛతకు పరిశుభ్రతకు విలువనిస్తూ ముందుకు వెళ్లాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. అలాగే ఆగస్టు నెల ఎంతో పవిత్రమైనదని ఈ నెలలోనే బాలగంగ్యాధర్ తిలక్ పుట్టిన రోజు, రాఖీ పౌర్ణమి, కృష్ణాష్టమి పండుగలు వస్తాయని గుర్తు చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్ డేను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ పి.శవరాంరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కమిటీ మెంబర్ పాకనాటి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వెంకటాచారి, డి.రాజేష్, సెక్రటరీ రేఖ, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై యువజన కాంగ్రెస్ ఫిర్యాదు

తెలంగాణ అభివృద్ధి చూసి ఓర్వలేక నిరాధార ఆరోపణలు

మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజహరుద్దీన్



**మిర్యాలగూడ, జూలై 27 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యువజన కాంగ్రెస్ నాయకులు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్ గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అజహరుద్దీన్ మాట్లాడుతూ..తెలంగాణలో అనూహ్యమైన అభివృద్ధి పనులు సాగుతున్నాయి. దీనిని చూసి ఓర్వలేకే కౌశిక్ రెడ్డి నిరాధార వ్యాఖ్యలు చేశారు. సీఎం మీద అసత్య ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. దమ్ముంటే చేసిన మాటలపై నిలబడాలి. లేకపోతే ఎక్కడికైనా వెళ్లిన అడ్డుకుంటాం అని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి తక్షణం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే యువజన కాంగ్రెస్ రోడ్డెక్కి తీవ్రంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ పర్వేజ్ ఖాన్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నామ అజయ్, నాగునాయక్, సల్మాన్, సతీష్ నాయుడు, మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు చింతకాయల సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు అశోక్, అజయ్, వేములపల్లి మండల ఉపాధ్యక్షుడు చంటి తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ తీగలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి: సిపిఎం





**మందమర్రి టౌన్ జులై 27 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని దొర్లబంగ్లా ఊరు రామకృష్ణపూర్ దారిలో ఉన్న కరెంట్ తీగలపై చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా మారి ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి,మందమర్రి మండల కార్యదర్శి దూలం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ తీగలపై ప్రమాదకరంగా చెట్ల కొమ్మలు పెరిగి ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించకపోవడమంటే ప్రజల ప్రాణాలంటే అధికారులకు ఎంత చులకన భావమో అర్థమవుతుందని కొమ్మలు ఇరిగిపడితే సుమారు పది కరెంటు పోల్స్ విరిగిపోయి సుమారు మూడు నాలుగు లక్షల రూపాయల నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు.విద్యుత్ అధికారులు తమకు సంబంధం లేదన్నట్టుగా ఇక్కడి ప్రజలు పదేపదే అధికారులకు చెప్పిన మాకు సంబంధం లేదు అనడం ఏమిటని వారు తెలిపారు.వెంటనే అధికారులు స్పందించి కరెంట్ తీగలపై ఉన్నా చెట్ల కొమ్మలను తొలగించకుంటే కరెంట్ ఆఫీసు ముందు ధర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన వర్కాల గాలయ్య కుమారుడు వర్కాల శివకుమార్,ధనలక్ష్మి ల వివాహ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి, ఎన్ఆర్ఐ దుబ్బాక అమరేందర్ రెడ్డిలతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చిట్యాల పట్టణానికి చెందిన ఆలే శ్రీహరి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, చిట్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,బెల్లి సత్తయ్య, చెరుకుపల్లి శ్రీశైలం, మల్లెబోయిన మల్లేశం తదితరులున్నారు



# పట్టణ పారిశుధ్యంపై స్వయంగా ఎమ్మెల్యే పర్యవేక్షణ

ప్రధాన వీధుల్లో పరిశుభ్రతలపై కఠిన సూచనలు..నిర్లక్ష్యంపై చర్యల హెచ్చరిక



**మిర్యాలగూడ, జూలై 27 (క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ పట్టణ పారిశుధ్యంపై పూర్తి కట్టడి తీసుకునేందుకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆదివారం బైక్‌పై స్వయంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సహాయకులు లేకుండా వాహనంపై ఒక్కరే ప్రయాణిస్తూ, మున్సిపల్ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పారిశుధ్య పనులను సమీక్షించారు.బస్టాండ్, ప్రధాన రహదారులు, నెరుగుబడిన వీధులపై కార్మికులు చేసే పనులను అడుగడుగునా పరిశీలించిన ఎమ్మెల్యే, అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులను మరింత వేగవంతంగా, నాణ్యతతో నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.పారిశుధ్య కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడిన బీఎల్ఆర్, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడంలో వారి పాత్ర కీలకమని గుర్తు చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చే పరిస్థితులు ఉండకూడదని స్పష్టం చేశారు.



# మందమర్రి లో పేకాట రాయుళ్ల అరెస్ట్

**మందమర్రి టౌన్ జులై 27 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై పక్క సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఆదివారం మందమర్రి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల శివ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వారి వద్ద నుండి రూ. 38,150/- నగదు, 06 సెల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.అంతేకాకుండా తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతినిచ్చి, వారి నుండి కమీషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివపై కూడా కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న మందమర్రి ఎస్సై రాజశేఖర్‌ను, ఏఎస్ఐ మిళింద్ కుమార్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, చైతన్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి వారిని అభినందించారు.

# మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా రంగు శ్రీనివాస్

**మందమర్రి టౌన్ జులై 27 క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో తైక్వాండో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాజిద్ అలీఖాన్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా రంగు శ్రీనివాస్ కి శనివారం నియామక పత్రం అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ తైక్వాండో క్రీడకి మంచి భవిష్యత్తు ఉందని పిల్లలకు తైక్వాండో నేర్పించటం వలన వారు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. నాపై నమ్మకంతో ఈ యొక్క అవకాశం కల్పించిన రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వజిద్ అలీఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

